
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 10 | జూన్ | 2026 | పేజీలు: 08





# ఉచిత విద్యుత్ చారిత్రాత్మకం

## దేవాదుల ప్రాజెక్టుతో సాగులో అభివృద్ధి


- వ్యవసాయం, విద్యుత్ అవసరాలపై ప్రాధాన్యం
- రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు
- ఉచిత విద్యుత్ పథకం ప్రజలకు ప్రయోజనం
- మహిళా సంఘాలు, సంక్షేమ పథకాల అమలు
- ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటు
- ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో
- రూ. 60.62 కోట్ల వ్యయంతో విద్యుత్ అభివృద్ధి పనులు
- సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు







**జనగామ, అక్షిత బ్యూరో :** జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ. 60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు సంబంధించిన నూతన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా ..మిగతా 2లో






# చెట్లను నరికిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు

## పచ్చని చెట్లు నరికివేత

- చెట్లను నరికిన వారిపై చర్యలు
- శివ, విజయ్, ప్రవీణ్ పై ఫిర్యాదు
- అనుమతులు లేకుండా చెట్లు నరికితే కఠిన చర్యలు
- ఫారెస్ట్ రేంజ్ అధికారి





**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో అనుమతులు లేకుండా చెట్లను నరికివేయడం చట్టరీత్యా నేరం. బాధ్యులపై ఫారెస్ట్ యాక్ట్, మున్సిపల్ చట్టాలు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టాల కింద జరిమానాలు, క్రిమినల్ కేసులు నమోదు చేసే నిబంధనలు ఉన్నాయి. చెట్లను అక్రమంగా నరికితే, స్థానిక పోలీసులకు క్రిమినల్ "ట్రస్పాస్" కింద ఫిర్యాదు ..మిగతా 2లో

# భూ భారతి.. రైతుకు భరోసా

- ప్రజా సంక్షేమమే పరమావధి
- ప్రజా నమ్మకమే ఈ ప్రభుత్వ బలం
- మీడియా సమావేశంలో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తోందని ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం విశ్వాసానికి పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా దర్బార్ విజయవంతం కావడమే నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో కలిసి ..మిగతా 2లో



## ఉచిత విద్యుత్ చారిత్రాత్మకం



**మొదటి పేజీ తరువాయి...**

నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో లిఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరిలి మాట్లాడుతూ.. ఘనపూర్ (స్టేషన్) ప్రాంత అభివృద్ధికి ఈ విద్యుత్ సబ్ స్టేషన్లు కీలకమన్నారు. ఒకప్పుడు వలసలకు కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం దేవాదుల ప్రాజెక్టు, ఉచిత విద్యుత్ వల్ల వ్యవసాయ అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రఘునాథపల్లి 132 కేవీ సబ్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, లైన్ షిఫ్టింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కూడా కేటాయించాలని లిఉప ముఖ్యమంత్రినిలి కోరారు.

ఈ నేపథ్యంలో లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి మాట్లాడుతూ.. రైతులు, ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరా రైతు సేవా కేంద్రాల మహిళలకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అనంతరం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిలి మాట్లాడుతూ.. రూ. 60.62 కోట్ల వ్యయంతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లోడ్ మేనేజ్‌మెంట్ మెరుగుపడటంతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉంటుందని తెలిపారు.

తదనంతరం ట్రాన్స్‌కో సీఎండీ మాట్లాడుతూ.. విద్యుత్ రంగ అభివృద్ధి కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. అధిక లోడ్ సమయంలో సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ ద్వారా సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని, వ్యవస్థ మరింత బలపడుతుందని వివరించారు.

# చెట్లను నరికిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

చేయవచ్చు. చెట్లను నరకకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సొంత భూముల్లో పెరిగిన చెట్లను నరకడానికి కూడా వాల్టా చట్టం ప్రకారం తప్పనిసరిగా అటవీ శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఉదయగిరి విల్లాస్ లో అకారణంగా చెట్లను నరికి వేసిన శివ, విజయ్, ప్రవీణ్ లపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్,అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఉదయగిరి విల్లాస్ గోడకు ఆనుకొని ఉన్న పెరిగిన చెట్లను అనవసరంగా శివ, విజయ్, ప్రవీణ్ నరికి వేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అటవీశాఖ, జిహెచ్ఎంసి, అధికారులు బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.





**రెవెన్యూ అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన విజయ్**

ఉదయగిరి విల్లాస్ లో అనుమతులకు విరుద్ధంగా చెట్లు నరికి వేసిన విషయం పలువురు తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం పటాన్‌చెరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్, జిపిఓ రమేష్ పర్యటించ గా.. ఉదయగిరి విల్లాస్ సొసైటీ కోశాధికారి విజయ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో దురుసుగా మాట్లాడారు.. చెట్లు నరికితే నేరమా.. దీనికి ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులపై మండిపడ్డాడు. మీరేం చేసుకుంటారు .. చేసుకోమని దురుసుగా భయభ్రాంతులకు గురి చేసేటట్టు జవాబునిచ్చి వెళ్ళిపోయారు.

**చెట్లను అనుమతులు లేకుండా కొట్టేశారు**

ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా 30 ఏళ్లుగా ఉన్న మామిడి చెట్టు అక్రమంగా కొట్టివేసిన శివ, విజయ్, ప్రవీణ్ లపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ఉదయగిరి విల్లాస్ లో ఎన్నో ఏళ్లుగా ఉన్న భారీ వృక్షాలను ఎటువంటి అనుమతులు లేకుండా కొట్టి వేయడంపై జిల్లా అటవీ శాఖ అధికారి,పటాన్‌చెరు తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. గత కొన్ని రోజుల క్రితం అటవీ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారుల అనుమతి లేకుండా భారీ వృక్షాలను శివ, విజయ్, ప్రవీణ్ నరికి వేయడం పట్ల ఫిర్యాదు చేయడంతో... సంబంధిత అధికారులు విచారణ చేసి చెట్లను నరికి వేసిన ముగ్గురిపై జరిమానా విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అమలుకు నోచుకోని వాల్టా చట్టం**

ప్రభుత్వం అటవీ సంపదను కాపాడేందుకు తీసుకువచ్చిన వాల్టా చట్టం అమలుకు నోచుకోవడం లేదు అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం చెట్లను కాపాడేందుకు తీసుకువచ్చిన చట్టాలు అమలు చేయాల్సిన ... అధికారులు చేతివాటంతో ప్రత్యేక చట్టాలు సైతం పేపర్లకు మాత్రమే పరిమితం అవుతున్నాయి అనేది స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. అమలుకు నోచుకోకపోవడంతో అక్రమార్కులు చెట్లను ఇష్టానుసారంగా నరికి వేస్తున్నారు. దీంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పెంచిన వృక్షాలు అక్రమార్కులు కొట్టి వేస్తున్నారు.

**చెట్లను నరికి వేసేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు: అటవీ శాఖ అధికారి విజయ్**

చెట్లను నరికి వేసేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, శివ, విజయ్, ప్రవీణ్ చెట్లను నరికి వేయడం సరికాదన్నారు. అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**చర్యలు తీసుకుంటాం: తహసిల్దార్ హరిబాబు**

ఉదయగిరి విల్లాస్ ఉన్న చెట్లను నరకడం నేరం. ఒకవేళ వాటిని నరకాలంటే రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి. అటవీ ప్రాంతంలో అయితే అటవీ శాఖ అనుమతి ఉండాలి. అనుమతి లేకుండా చెట్లను నరికితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.మా సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్, (జిపిఓ) క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. నివేదిక వచ్చిన తర్వాత క్షుణ్ణంగా పరిశీలించి చెట్లు కొట్టి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# భూ భారతి.. రైతుకు భరోసా



**మొదటి పేజీ తరువాయి...**

మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ జూలై 12 నాటికి పూర్తి కాబోతోందని వెల్లడించారు.

**14 క్లస్టర్లలో వెల్లువెత్తిన జనసందోహం 24వేల పైచిలుకు దరఖాస్తులు**

పాలేరు నియోజకవర్గాన్ని 14 క్లస్టర్లుగా వర్గీకరించి గత 25 నుండి 30 రోజులుగా ప్రజల వద్దకే ప్రభుత్వం అనే నినాదంతో ప్రజా దర్బార్ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. సోమవారంతో ఆఖరి విభాగం పూర్తయిందని ఈ కార్యక్రమాల ద్వారా దాదాపు 25 వేల మంది ప్రజలను తాను వ్యక్తిగతంగా కలిసి వారి సమస్యలను స్వయంగా కళ్లారా చూసి చెవులారా విన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజా దర్బార్‌లో పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి మొత్తం 24వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చాయన్నారు. అందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 11,000 అర్జీలు ఆసరా పింఛన్ల కోసం 5,200 అర్జీలు అందినట్లు వివరించారు. అలాగే గృహజ్యోతి పథకం దరఖాస్తులతో పాటు అంతర్గత రహదారులు మురుగు కాలువలు తాగునీరు వంటి స్థానిక సమస్యలపై కూడా ప్రజలు పెద్ద ఎత్తున వినతులు సమర్పించారని చెప్పారు.

**భూ భారతి చట్టంతో సాదాబైనామాల సమస్యకు శాశ్వత పరిష్కారం**

గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చే ముందు సాదాబైనామాల అప్‌లోడ్‌కు అవకాశం ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో చేర్చకుండా రైతులను గాలికి వదిలేసిందని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 9,26,000 సాదాబైనామా దరఖాస్తుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రి మండలి నిబంధనలను సవరించిందని తెలిపారు. గతంలో భూమి అమ్మిన వారి సమ్మతి కూడా కావాలనే నిబంధన ఉండేదని కానీ రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అమ్మిన వారి సమ్మతి అవసరం లేకుండా నిబంధనలు మార్చామన్నారు. ఇప్పటికే ఐదున్నర లక్షల దరఖాస్తులను గుర్తించి నోటీసులు ఇచ్చామని, మిగిలిన వాటికి మరో 15 రోజుల్లో నోటీసుల ప్రక్రియ పూర్తవుతుందని చట్టప్రకారం 30 రోజుల నోటీసు గడువు తర్వాత అర్హులైన అన్ని సాదాబైనామాలను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**ఆధునిక డిజిటల్ సర్వే.. సాగులో ఉన్న వారికే భూమి పట్టాలు**

తరతరాలుగా భూమి సాగులో ఉన్నా పట్టా పుస్తకాలు రావట్లేదని ఆవేదన చెందుతున్న రైతుల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి ఆధునిక భూ సర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**నిర్ణీత కాలపరిమితిలోగా గృహాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు**

ప్రజా దర్బార్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధికారుల యంత్రాంగాన్ని విభజించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కనీసం 45 రోజుల సమయం పడుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన వారి దరఖాస్తులను విడతలవారీగా అందజేస్తామని, అలాగే ఇళ్ల స్థలాల కోసం 1,500 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల స్థలాల కోసం సేకరించిన భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించామని, ఎక్కడైతే నివాసానికి యోగ్యమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో వాటిని సేకరించి రాబోయే కొద్ది రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయాలను తిప్పికొట్టిన ఓటర్లు**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రజాప్రతినిధులు పదేళ్లు దొరపాలన సాగించిన మాజీ మంత్రులు రాజకీయ దురుద్దేశంతో స్వలాభం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని వారి మాటల్లో ఎలాంటి నిజం లేదని మంత్రి కొట్టిపారేశారు. ప్రతిపక్షాలు చేసే విమర్శల్లో ప్రజలకు ఉపయోగపడే న్యాయమైన అంశాలు ఉంటే పంతాలకు పోకుండా సానుకూలంగా తీసుకుని తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన వారు కేవలం కాంగ్రెస్ శ్రేణులు మాత్రమే కాదని, అన్ని పార్టీలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో వచ్చారని మంత్రి అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ ప్రభుత్వం ఖచ్చితంగా మా సమస్యలు తీరుస్తుందనే అచంచల విశ్వాసం ప్రజల్లో కనిపించిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఉప ఎన్నికలు ఏవైనా సరే ఓటరు స్పష్టమైన తీర్పుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## ‘ఇందిరా మహిళా శక్తి’ పథకంలో భాగంగా

# లింగాలకు రెండు ఆర్టీసీ బస్సులు

### ప్రారంభించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ




**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ‘ఇందిరా మహిళా శక్తి’ పథకంలో భాగంగా. రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు 553 ఆర్టీసీ అద్దె బస్సులను అందజేయడం జరిగింది.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ బస్సులను మహిళా సంఘాల ప్రతినిధులకు పంపిణీ కార్యక్రమం...లింగాల మండల మహిళా సమాఖ్య మరియు చెంచు మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో రెండు బస్సులలో మహిళా సంఘాల సభ్యులు ఈ యొక్క పంపిణీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది...





గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బస్సులను ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులుగానే కాకుండా విజయవంతమైన వ్యాపారవేత్తలుగా మరియు బస్సు యజమానులుగా మార్చడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం..

ప్రతి ఒక్క మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడమే ఈ యొక్క ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం ఆ దిశగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళా సంఘాల సభ్యులకు ఇంద్ర క్రాంతి పథకం ద్వారా బస్సులను పంపిణీ చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ బుడ్డయ్య , మహిళా సమైక్య ఏపీఎం విజయ. మహిళా సమైక్య అధ్యక్ష , కార్యదర్శి, కోశాధికారి , మహిళా సంఘం సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఐకెపి అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఓ మైనర్ బాలికను బలవంతంగా అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ వరంగల్ జిల్లా ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పు వెలువరించారు. వివరాలు పోలీసులు ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ను వరంగల్ పట్టణంలోని దేశాయిపేటకు చెందిన మోతుకూరి శివ అనే యువకుడు ఫేస్బుక్లో పరిచయం పెంచుకున్నాడు. ఇంటికి రావడం , పోవడం చేస్తూ బాలికతో సన్నిహితంగా అంటూ బాలికను లైంగిక వేధింపులకు గురిచేశాడు . దీనిని గమనించిన బాలిక తల్లిదండ్రులు అతన్ని ఇంటికి రావద్దని హెచ్చరించారు . ఇల్లు ఖాళీ చేసి ఆటోనగర్ ప్రాంతంలో నివాసం మార్చారు . అయినప్పటికీ నిందితుడు మోతుకూరి శివ 2022 సంవత్సరం




జూన్ లో ఆటోనగర్ కు వెళ్లి బాలిక తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో లోపలికి వెళ్లి బాలికను బలవంతంగా అత్యాచారం చేశాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు .

ఆ తర్వాత నిందితునికి తిరిగి బెయిలు రావడంతో బయటికి వచ్చాడు .గత కొద్ది రోజులుగా వరంగల్ జిల్లా ఫోక్సోకోర్టులో ఈ కేసు ట్రైల్ విచారణ కొనసాగింది. బాధితురాలు తరపున కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గంప వెంకటరమణ వాదించారు. విచారణ అధికారిగా అప్పటి ఏసిపి గిరి కుమార్ విచారణ చేశారు. పీపీ వెంకటరమణ సాక్షాదారాలు బలంగా నిరూపించడంతో వరంగల్ జిల్లా అదనపు న్యాయమూర్తి, ఫోక్సోకోర్టు జడ్జి క్షమాదేశ్ పాండే నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు . బాధితురాలికి ప్రభుత్వం తరపున నాలుగు లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ కేసులో లైసెన్ అధికారిగా ఏఎస్ఐ హరికృష్ణ కానిస్టేబుల్ రమేష్ శ్రీనివాస్ వ్యవహరించారు.

# నేషనల్ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### కాజీపేట ట్రాఫిక్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పి వెంకన్న

**కాజీపేట్, అక్షిత న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ , మైనర్ డ్రైవింగ్ కేస్ లలో వాహనం సీజ్ చేయబడితే తేదీ. 10 నుండి తేదీ. 20 జూన్ వరకు కాజీపేట్ రైల్వే సెకండ్ క్లాస్ కోర్టులో “నేషనల్ లోక్ అదాలత్ “లో హాజరై కేసు క్లోజ్ చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వారి ఆధార్ కార్డు జిరాక్స్ వెహికల్ డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ కేసు ఉన్నవారు ఆధార్ కార్డు, లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసులో బర్త్






సర్టిఫికెట్ లేదా ఎస్ఎస్సి మెమో సమర్పించి తక్కువ జరిమానాతో కేసు క్లోజ్ చేసుకోవచ్చని సూచించారు.

2020 నుండి 2024 మధ్యలో ద్విచక్ర వాహనాలు డ్రంకెన్ డ్రైవ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్సు కేసు, పెండింగ్ చలాన్ కేసులో,ఇతర ఏదైనా కారణం తో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారికి పట్టుబడి, అట్టి వాహనం ట్రాఫిక్ పోలీస్ వారి అధీనం లో ఉన్నచో, అట్టి వాహనం కి సంబంధిచిన సరియగు పత్రాలు తీసుకొని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వచ్చి వాహనాన్ని తీసుకొని వెళ్లగలరని,ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## లింగాల మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి..

### లింగాల మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:** లింగాల మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం లింగాల మండల కేంద్రంలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో, ప్రజాప్రతినిధులతో మరియు స్థానిక ప్రజలతో చర్చించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య. ఎంపీడీవో చంద్రశేఖర్. గ్రామ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** త్రైమాసిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను పరిశీలించారు.గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ మరియు ఎన్నికల విభాగ డిటి రంజిత్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఘటనపై మాజీ ఎంపీ నామ ఆగ్రహం

### నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మంలో 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటనపై బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం చేసి భవనం పై నుంచి తోసేయడం అమానుషమని ఖండించారు. చిన్నారులపై ఇలాంటి పైశాచిక దాడులు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి అత్యంత కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని కోరారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నేరస్తుల గుండెల్లో భయం పుట్టేలా ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


## వీధి కుక్కల దాడిలో గొర్రె పిల్లల మృత్యువాత



**త్రిపురారం అక్షిత న్యూస్:** వీధి కుక్కల దాడి లో 40 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. మంగళవారం గొర్రెల కాపరులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా త్రిపురారం మండలం బాబు సాయిపేట గ్రామంలో మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం అజిలాపురం కు చెందిన కౌకుంట్ల కొమురయ్య , సాయిలు, లక్ష్మయ్య, జలప్ప అనే గొర్రెల కాపరులు మేత కోసం గత మార్చి నెలలో 600 గొర్రెల మంద లను తీసుకొని వచ్చారూ ఎప్పటి లాగే సోమవారం మేత కోసం గొర్రెలు వెళ్ళగా వాటి పిల్లలు 50 వరకు ఉన్నాయి. వాటి చుట్టూ ఇనుప కంచె వేసి ఉండగా వీధి కుక్కలు ఒక్కసారి గా దాడి చేయడం తో 30 నుండి 40 గొర్రె పిల్లలు మృతి చెందాయి. దాదాపు రూ.2 లక్షల రూపాయల వరకు నష్టం వచ్చినట్లు గొర్రెల కాపలా దారులువాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలి కోరుతున్నారు. మేత కోసం వచ్చిన మాకు ఇలాంటి నష్టం జరగడం చాలా బాధగా ఉందని అన్నారు. దాతలు ఎవరైనా ఉంటే తమను ఆదుకోవాలి వేడుకుంటున్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**





**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి:** జిల్లా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

**సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను సందర్శించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో :** ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్ లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం.. మూతబడిన బస్టాండ్‌కు త్వరలోనే ప్రారంభం

**ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ సలహాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని లింగాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ స్పష్టం చేశారు. మంగళవారం లింగాల పట్టణ కేంద్రంలో విస్తృతంగా పర్యటించి స్థానిక మార్కెట్‌లోని టీ, టిఫిన్ సెంటర్లను సందర్శించి సామాన్య ప్రజలతో, వ్యాపారులతో ముచ్చటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా రంజక పథకాలు, ఆరు గ్యారంటీల అమలు తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గత కొంతకాలంగా మూతబడి, పాతబడిపోయిన బస్టాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సూచనల మేరకు త్వరలోనే పునఃప్రారంభించి, నూతనంగా పునర్నిర్మాణం చేస్తాం.

ప్రయాణికులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్టాండ్ పరిధిలో నూతన బస్సుల సర్వీసులను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం,పట్టణ సమస్యలు,బస్టాండ్ సమస్యపై అక్కడికక్కడే ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించేది లేదు. ఇచ్చిన మాట ప్రకారం బస్టాండ్ పునర్నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం.ప్రజా ప్రభుత్వ పాలన: కాంగ్రెస్ ప్రభుత్వం పేద, నడితరగతి వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తోంది. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరుస్తున్నాం.పట్టణ కేంద్రాల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, బస్టాండ్ ఆధునికీకరణ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణల ఆధారాలుంటే బహిరంగ చర్చకు మేము సిద్ధమే

**ఉత్తమ్ దంపతులపై అసత్య ప్రచారాలు మానుకోవాలి**

**కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, రాజకీయ అక్కసుతో చేసిన వ్యాఖ్యలేనని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు మైలారిశెట్టి భాస్కర్ తీవ్రంగా ఖండించారు. కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుండటాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

మాజీ ఎమ్మెల్యే తన మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లేదా అధికారులకు ముడుపులు అందుతున్నాయని ఆరోపించడం సులభమేనని, అయితే ఎవరైనా అధికారి ముడుపులు ఇచ్చినట్లు ఆధారాలతో నిరూపించగలరా అని ప్రశ్నించారు. ముడుపులు ఇచ్చిన అధికారి ఎవరో ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆయన హయాంలోనే అవినీతి, అక్రమ వసూళ్లు జరిగాయనే ఆరోపణలు అప్పట్లో వచ్చాయని గుర్తు చేశారు

మాజీ ఎమ్మెల్యే అవినీతిని, నియంతృత్వ ధోరణిని ప్రజలు భరించలేకనే ఎన్నికల్లో చిత్తుగా ఓడించారని వ్యాఖ్యానించారు. గతంలో కోదాడలో ప్రతి వ్యవహారంపై తన ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం జరిగేదని, ప్రస్తుతం మాత్రం ప్రజాస్వామ్య వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ పని స్వేచ్ఛగా చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నాయకులపై ఆధారాలు లేకుండా విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. కోదాడలో ఒక్క పైసా లంచం తీసుకున్నట్లు నిరూపించగలిగితే ప్రజల ముందుకు రావాలని సవాల్ చేశారు. కోదాడ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు

# ప్రతి పాఠశాలలో 10 శాతం ప్రవేశాల పెరుగుదల సాధించాలి

**ప్రతి పాఠశాలలో 10% ప్రవేశాల పెంపు లక్ష్యం**

**జీరో పాఠశాలలపై ప్రత్యేక దృష్టి**

**చిన్నబోయినపల్లి పాఠశాల ఆదర్శంగా నిలిచింది**



ములుగు, అక్షిత న్యూస్: జిల్లాలోని ప్రతి పాఠశాలలో కనీసం 10 శాతం మేర విద్యార్థుల ప్రవేశాల పెరుగుదల సాధించాలని, జీరో విద్యార్థుల పాఠశాలల్లో నమోదు పెంపునకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలల పునఃప్రారంభానికి ముందే అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2026-27 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత మెరుగుదల, ఎఫ్ఎల్ఎన్ మిషన్, ఎఫ్ఆర్ఎస్ హాజరు, బడిబాట కార్యక్రమం నిర్వహణ, పాఠశాలల పునఃప్రారంభ ఏర్పాట్లపై మంగళవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ప్రవేశాల పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. మండలాల వారీగా విద్యార్థుల నమోదు, కొత్త ప్రవేశాలు, బడిబాట కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.

జిల్లాలోని జీరో పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల వారీగా పాఠశాల వయస్సు పిల్లలను గుర్తించి వారందరినీ విద్యా వ్యవస్థలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రతి బాలబాలిక పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) మిషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో ప్రాథమిక చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి బోధన, హాజరు, మౌలిక వసతుల పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, విద్యుత్, ఫర్నిచర్, శానిటేషన్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.

చిన్నబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 12 మంది నుంచి 120 మందికి పైగా పెంచడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ ధూపాటి సతీష్, గ్రామ సర్పంచ్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి నమోదు సంఖ్యను గణనీయంగా పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి కృషి జిల్లాలోని ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం, డీఎంహెచ్ఓ గోపాలరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డీఐఈఓ, అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన 108 సెల్ ఫోన్ల రికవరీ

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**




నిర్మల్, అక్షిత ప్రతినిధి : పన్నెండు లక్షల తొంభై ఆరువేల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అందజేత ఇప్పటి వరకు రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు మొబైల్ ఫోన్ పోయిన, చోరీకి గురైనా సి.ఈ.ఐ.ఆర్ లో రిజిస్టర్ చేసుకోవాలి. సెకండ్ హ్యాండ్ మొబైల్స్ లో చోరీ ముఠాలను గుర్తించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 108 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరీ గురైన 108 మొబైల్ ఫోన్లు (పన్నెండు లక్షల తొంభై ఆరువేల రూపాయల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులతో మాట్లాడుతూ మొబైల్స్ ఎలా పోగొట్టుకున్నారు అని అడిగి తెలుసుకున్నారు.కావున వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మొబైల్ పోగొట్టుకున్న వినియోగ దారులు, ఫోన్ దొరికినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2250 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల డెబ్బై లక్షల రూపాయల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు.

ఈ మొబైల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనుమాముల మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఎనుమాముల మార్కెట్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎర్ర ప్రియాంక జిల్లా కలెక్టర్‌కు పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ యార్డులోని పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ జనార్దన్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద భీమా చెక్‌ను అందజేసిన సీపీ



వరంగల్, అక్షిత బ్యూరో: ఇటీవల రోడ్డు ప్రమాదం మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా మంగళవారం ప్రమాద బీమా చెక్ ను అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్. కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆర్. సతీష్ గత సంవత్సరం మే 15వ తారీకు స్టేషన్ ఘన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు. దీనితో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందజేయాలని సీపీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, సూపరింటెండ్ సంధ్య, సహాయకులు తులసి పాల్గొన్నారు

## పిల్లలను ఆశ్రమ పాఠశాలలో చేర్పించండి

**ప్రధానోపాధ్యాయులు లింగయ్య**



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: అమ్రాబాద్ మండల పరిధిలోని పటవర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో మూడవ తరగతి నుండి పదవ తరగతి దగ్గర విద్యను అందించడం జరుగుతుందని. మంగళవారం పటవర్లపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య ఆధ్వర్యంలో బి కే ఉప్పునుంతల గ్రామాలలో సందర్శించి ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందజేస్తున్న పుస్తకాలు ఉచిత బట్టలు .పాఠ్యపుస్తకాలు. నోట్ బుక్కులు. ప్లేట్లు. పెన్ను. పెట్టె .సబ్బులు .దుప్పట్లు. ఉదయం వివిధ రకాల టిఫిన్స్, సాయంకాలం స్నాక్స్. అందజేస్తుందని పిల్లల మా పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్య అందించడం జరుగుతుందని సూచించారు మా దగ్గరికి పంపించండి అంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం :సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం, అక్షిత న్యూస్:** తెలంగాణలో రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రం నుండి హైదరాబాదు పరేడు గ్రౌండ్ లో జరిగే సీఎం సభకు మహిళా సమైక్య సభ్యులతో బయలు దేరుతున్న బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులకు రాష్ట్రంలో 533 బస్సులను పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులను కేటాయించడం ద్వారా వారిని వ్యాపారరంగలో రాణించాలని మహిళలను శక్తిమంతులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఒక మహిళగా నియోజకవర్గంలో మహిళల సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. సభకు తరలిన వారిలో ఏపీఎం దుర్గాప్రసాద్, సిసీ శ్రీనివాసరావు, వివోలు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు..

# ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు రసీదు తీసుకోవాలి

**ప్రభుత్వ పథకాల మీద అవగహన అవసరం**

**డ్రగ్స్ మీద అవగాహన - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.లక్ష్మీపతి గౌడ్**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం షేర్నపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఇట్టి విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ హాజరై గ్రామస్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల యొక్క భూసార పరీక్షలు చేయించుకొని,పంటల బీమా చేయించి,నష్టాలను అధిగమించవచ్చని తెలిపారు.నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకంటే నష్ట పరిహారం పొందే వెసలుబాటు ఉంటుందని,వ్యవసాయం అంటే కేవలం పంటలు పండించడం మాత్రమే కాదు, ఇది ఒక సంస్కృతి, జీవన విధానం.మనకు కావాల్సిన ఆహారాన్ని అందించేది వ్యవసాయమే. బాల్యవివాహాలు,బాలకార్మిక చట్టాలు,ఆడ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం నేరమని తెలిపారు.పిల్లలకు చిన్నతనం నుండి మంచి రక్షణ,విద్యావకాశాలు కల్పిస్తే, వారి భవిష్యత్తు (దేశ భవిష్యత్తు) సురక్షితంగా ఉంటుంది అని తెలిపారు. వాయువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ట్రోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమానికి శైలజ (షేర్నపల్లి గ్రామా పంచాయతీ సెక్రటరీ) అనురాధ (గ్రామా సర్పంచ్), శ్యామప్ప (నారాయణపేట రురల్ కానిస్టేబుల్) భాగ్యరేఖ (అంగన్వాడీ టీచర్) వార్డ్ మెంబెర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్‌లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై సంచరిస్తున్న 12 వాహనాలను గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు వెంటనే నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని వాహనదారులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ... వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు. వాహనాల గుర్తింపు,ట్రాఫిక్ నియంత్రణ,నేరాల విచారణ వంటి అంశాల్లో నెంబర్ ప్లేట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కొంతమంది వాహనదారులు నిబంధనలను పట్టించుకోకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారని, అలాంటి వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోతే దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తించడం కష్టమవుతుందని,అందువల్ల ప్రతి వాహన యజమాని తప్పనిసరిగా నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు.రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు: డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేయరాదు.ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించరాదు. ఆటోలలో అనుమతించిన సీట్ల సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించరాదు.పాఠశాల విద్యార్థులను,కూలీలను ఆటోలలో అధిక సంఖ్యలో తీసుకెళ్లరాదు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడరాదు. రేసింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్ చేయరాదు.నిర్ణీత వేగ పరిమితులను పాటిస్తూ వాహనాలు నడపాల్సి ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచికలను తప్పనిసరిగా అనుసరించాలి. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య కోరారు.

# వసూళ్లకు వరంగా మారిన ఇందిరమ్మ ఇండ్లు

**పేదల వద్ద తీసుకున్న సొమ్ము వారికి అప్పజెప్పండి లేకపోతే చర్యలు తప్పవు**

**వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వసూళ్లకు పాల్పడిన వారికి వార్నింగ్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

**తప్పును నేరుగా ఒప్పుకుంటూ ముందుకు సాగుతున్న ప్రజా పాలన**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వసూల్ దందాకు వరంగా మారిన ఇందిరమ్మ ఇండ్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల నిజం చేయడానికి ప్రకటించిన పథకం పేదోడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లు ఇదే అదనుగా భావించిన వసూల్ దొంగలకు వరంగల్ తూర్పు తో సహా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఒక్క లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు దందా సురువు చేసినట్లు కాంగ్రెస్ నేతలే బహిర్గతం చేస్తున్నారు. ఇది వాస్తవం కూడా ఇటీవల వరంగల్ తూర్పు నియోజకవర్గం లో మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఇటీవల పాత డివిజన్ కమిటీలు రద్దు చేస్తూ కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క డివిజన్ వారీగా పాతవారిని కొత్తవారిని సూచనలు చేస్తూ ఎవరైతే లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారు తనకు తెలుసునని వారందరి జాబితా తన వద్ద ఉన్నదని మర్యాదగా తీసుకున్న డబ్బులను లబ్ధిదారులకు అందించకపోతే తానే స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పడం వెనుక ఒకపక్క నిజాయితీకి ఒప్పుకోవాలా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇటువంటి దుర్మార్గాలు జరుగుతున్నందుకు ప్రజా పాలన అంటే ఇలాగే ఉంటుందా అని అనుకోవాలా అనే సందేహంలో ప్రజలు ఉన్నారు.

గతంలో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పూర్తిస్థాయిలో తాము నమ్ముకున్న కార్యకర్తలకు కేటాయించి వారి నుండి కమిటీల సభ్యులు డబ్బులు వసూలు చేశారనేది జగమెరిగిన సత్యం ఈ తరుణంలో వారిని మార్చి రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో కొత్త కమిటీలు వేయడం వెనుక పాత కమిటీలు సంపాదించుకున్న కాడికి చాలును అన్నట్లుగా కొత్త కమిటీలు వారు కొత్త సభ్యులు సంపాదించుకునేందుకు అణువుగా మరలా కమిటీలు మారుస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇటువంటి వసూళ్లకు స్వస్తి చెప్పి తప్పు చేస్తే శిక్షలు ఉంటాయనే విధంగా నిజమైన లబ్ధిదారుల ని ఎంపిక చేసి వారికి న్యాయం చేస్తే ప్రజా పాలన అనే పదానికి అర్థం ఉంటుంది. కానీ తప్పు చేసిన ఏమీ కాదులే అనే విధంగా ఉంటే ఇటువంటి కమిటీలు మారుతూనే ఉంటాయి లబ్ధిదారులకు మోసం జరుగుతూనే ఉంటుంది. ప్రజల సొమ్ము నిజమైన పేదవారికి కాకుండా మోసం చేసే వారికి అధికార పార్టీ అనుకూలూరకు పథకాలు అందజేయడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారు.డబ్బున్న వాళ్ళకే పథకాలు అందుతున్నాయి లంచాలు ఇవ్వలేని వారు పథకాలకు అర్హులు కాలేకపోతున్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని సరైన విధంగా పేద లబ్ధిదారులకు నిజమైన ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించి లంచాలు లేని ప్రజా పాలన అందించాలని పేద ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలి

## ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

## "దిశ" సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు





**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ చేరేలా జిల్లా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పలువురు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీ చామల కిరణ్ రెడ్డి కి వివిధ శాఖల అధికారులు నివేదికలు వారి పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నందున సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాలని, అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు పెద్ద ఎత్తున ప్రచారం చేసి అవగాహన కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఆయా శాఖల్లో అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సద్వినియోగం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్స్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ దృష్టి సారించాలి

## బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొల్లోజు దిలీప్‌కుమార్



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొల్లోజు దిలీప్‌కుమార్ డిమాండ్ చేశారు..

భూపాలపల్లి జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, వాటిపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు డీఈఓకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కొల్లోజు దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచడంతో చిన్న, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోందన్నారు.కొన్ని పాఠశాలలు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు. ఐఐటీ, జేఈఈ, సీబీఎస్ఈ కోచింగ్ పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తున్న విషయంపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకుని నిరుపేద విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య హరీష్, బానోతు మహేశ్వర్, కత్తి వినయ్ గౌడ్, కళ్లేపల్లి ప్రేమ్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు..

## కాళేశ్వరంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ)

# జిల్లా విస్తృత స్థాయి సమావేశం

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం: జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్



**అక్షిత బ్యూరో జయశంకర్ భూపాలపల్లి ( కాళేశ్వరం) :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన, మరియు సంఘం బలోపేతమే ధ్యేయంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాళేశ్వరంలో జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్‌కార్డు సభ్యుడు సామల శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంకణాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన జర్నలిస్టుల సేవలను స్మరించుకుంటూ, వారికి నివాళులర్పిస్తూ సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

**సభ్యత్వ నమోదు ప్రారంభం - 29న జిల్లా మహాసభ:**

సంఘం బలోపేతానికి సభ్యత్వ నమోదు అత్యంత కీలకమని పేర్కొంటూ, నాయకులు ఈ సమావేశంలో అధికారికంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ ఉత్సాహంగా సభ్యత్వాలు నమోదు చేసుకుని సంఘాన్ని మరింత శక్తివంతం చేయాలని కోరారు. అలాగే, ఈ నెల 29వ తేదీన భూపాలపల్లిలో నిర్వహించనున్న జిల్లా మాససభను (మహాసభ) జర్నలిస్టులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు సట్ల మురళి, ఎంఎల్ఎన్ మూర్తి, శ్రీశైలం, ఈర్నాల సుమన్, నాగరాజు, హైమద్, ప్రవీణ్‌కుమార్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, మూబిన్, టేమ్జ్ అధ్యక్షుడు సాంబయ్య, రజనీకాంత్, ప్రభాకర్, శివ, రాజేందర్, రవి, దేవేందర్, లక్ష్మణ్‌లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టుల ఐక్యతను చాటడానికి, సంక్షేమ సాధన దిశగా అడుగులు వేయడానికి ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# ఎల్లమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్ దుర్షేడ్ శివారులో గల ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు

అనంతరం మల్లన్న దేవాలయం నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు ఏర్పాటు చేసిన నూతన స్ట్రీట్ లైట్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నగరపాలక సంస్థ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న యువత



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** పోగొట్టుకున్న డబ్బులు వెతికి తిరిగి ఓ ముసలమ్మకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు యువకులు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీలో బాలమ్మ అనే వృద్ధురాలు దగ్గర 20వేల 150రూపాయలు నగదును వనపర్తి రోడ్ లో పోగొట్టుకుంది. డబ్బులు పోయవని తెలుసుకున్న వృద్ధురాలు రోడ్ పక్కన బోరున ఏడుస్తుంది. కానాయపల్లి గ్రామానికి చెందిన యువకులు చందు, రవి స్వగ్రామానికి వెళ్తూ బోరున ఏడుస్తున్న వృద్ధురాలు దగ్గరకు వెళ్లి ఎమ్ జరిగిందని వివరాలు అడిగారు. నా డబ్బులు ఎక్కడో పడిపోయావని సమాధానం ఇచ్చింది. దింతో యువకులు చుట్టుపక్కల ఆరా తిశారు. డబ్బులు ఒక వ్యక్తికీ దొరికినట్టు ఒకరు చూసి చెప్పాడు. వెంటనే అతని ఇంటికి వెళ్లి నీకు దొరికిన డబ్బులు ఒక వృద్ధురాలివి ఇవ్వాలని అడిగారు. ఆ వ్యక్తి దొరికిన డబ్బులు తిరిగి వాళ్లకు ఇవ్వగ వాళ్ళు ఆ వృద్ధురాలి దగ్గరకు వచ్చి ఇగో నీవు పోగొట్టుకున్న డబ్బులు అని తిరిగి ఇచ్చేశారు. దింతో వృద్ధురాలు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి నమస్కారం చేసింది. వీరి నిజాయితీని చూసి పలువురు అభినందించారు.

# సీఎం సభలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ శ్రేణుల హల్ చల్..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన అనంతరం మియాపూర్ లో భారీ బహిరంగసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ యువత ఉత్సాహంగా సభా వేదిక వరకు ర్యాలీ గా బయలుదేరి వెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హలచల్ చేస్తూ నినాదాల తో హోరెత్తించారు. ఈ కార్యక్రమం జగదీశ్వర్ గౌడ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల రవి కుమార్ గౌడ్ తాంద్ర రామచందర్ గౌడ్,చింతల సురేష్ కురుమ సుంత్రమోని సత్యరాజ్ ముదిరాజ్,సిద్ధాపూర్ రాజు రెడ్డి, బైకడీ శ్రీకాంత్, కడుకుంట్ల రాఘవేంద్ర యాదవ్, చాపల సాయికిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## ఉత్తమ్ దంపతులపై నిరాధారణమైన ఆరోపణలు చేసినందుకు ఫిర్యాదు

### కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, పిల్లుట్ల శ్రీనివాస్



**కోదాడ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డిలపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పై కాంగ్రెస్ నాయకులు రావెల్ల కృష్ణారావు, పిల్లుట్ల శ్రీనివాస్, లు స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. మంగళవారం కోదాడ డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేసి అనంతరం మాట్లాడారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో వేలాదికోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణ చేయటం సరైనది కాదన్నారు. అవినీతి ఆరోపణల పై ఆధారాలు ఉంటే సంబంధిత అవినీతి నిరోధక శాఖలకు ఫిర్యాదు చేయాలి, లేదా ప్రజాక్షేత్రంలో ఆధారాలను బహిర్గతం చేయాలి తప్ప, స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను, కించపరిచే విధంగా వారిపై అవినీతి ఆరోపణలు చేయటం మానుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం కోదాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులను, అధికారపక్ష నాయకుల పై నిరాధారమైన ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి చేకూరాలని ప్రయత్నించడం హేమమైన చర్యని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఆధారాలు లేకుండా ఎవరి పై ఆరోపణలు చేయరాదని, అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఫిర్యాదు అందజేసిన వారిలో మైలారి శెట్టి భాస్కర్, పాలడుగు సంజీవ్, షరీఫ్, బాగ్దాద్, కామల్ల ప్రవీణ్, పిడతలు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా రాజీతో కేసులను పరిష్కరించుకోండి:లి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్.



**జగిత్యాల అక్షితబ్యూరో:** జూన్ 20, 2026న నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్. ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ నిర్వహణకు సంబంధించిన కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు తదితర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు."రాజీ మార్గమే రాజమార్గం" అనే భావనతో న్యాయ వ్యవస్థ కల్పించిన ఈ అవకాశాన్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది మరియు ఇతర అధికారులు రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.

# భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై అధికారులు ప్రథమ ప్రాధాన్యతగా పనిచేయాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొదటి ప్రాధాన్యతగా బుద్ధారం పెద్ద సముద్రం కు సంబంధించి 101 ఎకరాలు, గణప సముద్రం కు సంబంధించి 164 ఎకరాలు, తూముకుంట, సంగినేనిపల్లి కల్వకు సంబంధించి 94 ఎకరాల భూ సేకరణ వేగంగా అడుగులు ముందుకు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైన పేర్కొన్న భూములకు సంబంధించి మొత్తం ఎంతమంది రైతులు ఉంటారు, వారిలో పట్టా రైతులు ఎంతమంది అనే వివరాలతో డేటా తయారు చేయాలన్నారు. జిల్లాస్థాయి నెగోసియేషన్ కమిటీ ఏర్పాటు చేసి తేదీలు ఖరారు చేసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నష్టపరిహారం గురించి చర్చించాలన్నారు. కమిటీ సమావేశం గురించి ముందస్తుగానే రైతులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జులై మొదటి వారంలోగా ఆయా భూములకు సంబంధించి అవార్డులు పూర్తి చేసే విధంగా పనులు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణులకు పెట్టే భోజనం కలుషితం కాకుండా చూడాలి

### పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు, గర్భిణులు భోజనం చేస్తారని అందువల్ల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి భోజనం విషయంలో పరిశుభ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఐ.డి. ఒ సి సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార భద్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వడిజర్లు, సి.డి.పి. ఒ లు పాల్గొనగా నవీన్ ఆహార భద్రత, పరిశుభ్రత పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతలు పాటించాలని, వంట చేసే ఆయాలు పరిశుభ్రంగా ఉండడం, చేతులు బాగా కడుక్కుని వంట సామానులు, ఆహార పదార్థాలు ముట్టుకోవడం వంటివి చేయాలని సూచించారు. కూరగాయలు బాగా కడిగిన అనంతరం వాటిని వాడటం, పాత్రలు సబ్బుతో కడిగి వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, స్టోర్ రూమ్ కు మంచి గాలి, వెలుతురు ఉండే విధంగా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సరిగ్గా ఉడకని చికెన్ ఒక గర్భిణి తింటే గర్భిణితో పాటు కడుపులో ఉన్న శిశువు సైతం అనారోగ్యానికి గురవుతుందని ఉదాహరణగా చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలు తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు చిన్నప్పటి నుంచే నేర్పించాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, డి.సి.పి.ఓ రాంబాబు, సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి ర్యాలీ..

### పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు..




**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ చౌరస్తా వద్ద నిర్వహించిన మహా బహిరంగ సభలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన భారీ అభివృద్ధి ర్యాలీలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ తమ టీమ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆల్విన్ క్రాస్ రోడ్స్‌లోని విజేత నుంచి సభా ప్రాంగణం వరకు సాగిన ఈ భారీ ర్యాలీ ప్రజల ఆకాంక్షలకు, శేరిలింగంపల్లి అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు మాస్కులు ధరించి, అభివృద్ధి సందేశాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సుమారు రూ.2,000 కోట్లకు పైగా విలువైన పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరగడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ప్రధానంగా మియాపూర్ ఫ్లైఓవర్, లింగంపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ), గచ్చిబౌలి ఐ ఐ టి జంక్షన్ ఫ్లైఓవర్, ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కోర్ అర్బన్ స్కూల్స్ వంటి కీలక ప్రాజెక్టులు శేరిలింగంపల్లి అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా రూపుదిద్దుకోనున్నాయి. ఈ ప్రాజెక్టులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాల విస్తరణకు దోహదపడనున్నాయి. ప్రజా సంక్షేమం, నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో ముందుకు సాగుతుండగా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా పురోగమిస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ మహా అభివృద్ధి సభ, ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యం, నాయకత్వం యొక్క సంకల్పం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథం కలిసిన ఈ కార్యక్రమం శేరిలింగంపల్లి అభివృద్ధి చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిందని నాయకులు అభిప్రాయపడ్డారు.